# జగిత్యాల కలెక్టరేట్లో ఏసీబీ దాడులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** జగిత్యాల కలెక్టరేట్ లోని ట్రెజరీ కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘును రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన పవన్ అనే కానిస్టేబుల్ కు మంజూరైన సీపీఎస్ బిల్లులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని సీనియర్ అసిస్టెంట్ రఘు డిమాండ్ చేశాడు. నిత్యం లంచం ఇవ్వాలని వేధింపులకు గురి చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో సీనియర్ అసిస్టెంట్ రఘును శుక్రవారం ఏసీబీ అధికారులు వల పన్ని లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.




19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 12 ఏప్రిల్ 2025 పేజీలు : 8










## నేతన్నలు, రైతన్నల సంక్షేమం

# ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన





- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- 34 కోట్లతో నేతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి
- నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం
- అపెరల్ పార్క్‌లో మరో పరిశ్రమ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట , ఏప్రిల్ 11 :** నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝలతో కలిసి ప్రారంభించారు. ఈ -2లో

## సామాజిక అసమానతనలు

# తొలగించడమే పూలే ఆశయం





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణలతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, మహిళలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన -2లో

# చిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభం

- అరకొరగా ఏర్పాట్లు కలెక్టర్ రాకతో కోనేరు శుభ్రత
- తాగునీరు లేక భక్తుల అవస్థలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల /మల్యాల, ఏప్రిల్ 11:** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలోని మూలవిరాట్ కు ఉదయం అభిషేకం, ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి దీక్షాపరులు పాదయాత్రగా తరలివచ్చి, కల్యాణకట్ట భవనంలో దీక్ష విరమించి, కోనేరులో పుణ్య స్నానం ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటుచేశారు. భారీ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. భక్తులకు సౌకర్యంగా ఘాట్ రోడ్డుపై ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జయంతి ఉత్సవాలు నత్త నడకన సాగడంతో భక్తులు తీవ్రఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోనేరు మురికి నీరు ఉండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దర్శనం కోసం క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులకు కనీసం నీటి త్రాగునీరు సౌకర్యం, పాదయాత్రగా వచ్చే భక్తులకు నీటి సౌకర్యం అరకొరగా ఏర్పాటు చేశారు. 20 లక్షల లీటర్ల వాటర్ స్టోరేజ్ -2లో

## చిరుధాన్యాలతో శారీరక ఆరోగ్యం

**-అంగన్ వాడి సూపర్ వైజర్ ఏ. భారతి**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, ఏప్రిల్ 11 :** చిరుధాన్యాలతో శారీరక ఆరోగ్యం సాధ్యమని అంగన్ వాడి సూపర్ వైజర్ ఏ. భారతి అన్నారు. పోషక పక్షంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ 2 అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలపై ఆమె పరిపూర్ణ అవగాహన కల్పించారు. స్థానిక ఆహార పదార్థాలు మనకు చౌక ధరలో దొరికే ఆహార పదార్థాలను ఉపయోగించుకోవాలని సీజనల్ పండ్లు కూరగాయలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పుష్పలత, ఆశాలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పార్కులో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 11:** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సోమవారం రోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పార్కులో పారిశుధ్య పనులను పర్యవేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏడు విగ్రహాలకు పెయింటింగ్ వేయడం జరుగుతుందని అన్ని విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు చేపట్టి క్లీనింగ్ చేయడం జరుగుతుందని తెలిపినారు మరియు వన మహోత్సవంలో భాగంగా నేషనల్ హైవే డివైడర్ పైన ట్యాంకర్ ద్వారా వాటర్ పట్టడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి స్థానికరి ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం,అశోక్ నరేష్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

### సామాజిక అసమానతనలు

## తొలగించడమే పూలే ఆశయం

**మొదటి పేజీ తరువాయి...**వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి.సునీత , కలెక్టరెట్ ఏఓ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు హరి అశోక్ కుమార్, మానల కిషన్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి..**ఉన్నప్పటికీ కోనేరులో నీరు నింపకపోవడం అధికారులపై తీవ్ర విమర్శలు వస్తున్నవి. కలెక్టర్ పర్యవేక్షణకు వస్తున్నారని సమాచారంతో హుటాహుటిన కోనేరులో వాటర్ నింపారు. కొండగట్టు ఆలయానికి ప్రతి ఏటా వచ్చే భక్తులు డెవలప్మెంట్ లేకపోవడం పై ఇప్పటికైనా వసతి సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

**నేడు చిన్న జయంతి...**

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం చిన్న జయంతి వేడుకలు జరగనున్నాయి. శుక్రవారం ప్రారంభం అయిన జయంతి ఉత్సవాలు ఆదివారంతో ముగుస్తాయి.ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి కాషాయ దండు తరలి వస్తుంది. కొండగట్టు దేవస్థానంలో హనుమాన్ చిన్న జయంతిని ఘనంగా ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా తోలి రోజు శుక్రవారం వివిధ ప్రాంతాల నుండి ఆంజనేయ స్వామి దీక్షాపరులు, బక్తులు మండే ఎండలను సైతం లెక్క చేయకుంగా కాలినడకన కొండగట్టుకు చేరుకొన్నారు. నియమ నిష్టలతో స్వీకరించిన మండల, అర్థ మండల, 11 రోజుల దీక్షలను స్వామి వారి సన్నిధిలో మల విరమణ చేసి ఇష్ట దైవమైన ఆంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకొని స్వస్థలకు తిరుగు ప్రయాణమయ్యారు. చిన్న జయంతికి వచ్చిన ఆంజనేయ స్వామి దీక్ష పరులు, భక్తులు మురికిగా మరీనా కోనేరు లోనే పుణ్య స్నానాలు చేశారు. జయంతి ఉత్సవాలను పరిశీలించేందుకు కొండగట్టుకు వచ్చిన కలెక్టర్ సత్యప్రసాద్ కు భక్తులు సమస్యలు ఎ కరువు పెట్టారు. మీరు వస్తున్న విషయాన్నీ తెలుసుకున్న ఆలయ అధికారులు పుష్కరిణిలో నీటిని ఖాళీ చేయించి మంచి నీళ్లు నింపారని భక్తులు ఆరోపించారు. పుష్కరిణి లో నీళ్లు మలినం కాకుండా ఎప్పటికప్పుడు మార్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొండగట్టు గుట్ట కింద, గుట్ట పైన గల సాపు, ట్యాంకుల్లో 60 లక్షల లీటర్ల నీళ్లు అందుబాటులో ఉన్నాయని మిషన్ భగీరథ అధికారులు తెలుపుతున్నారు. అందుబాటులు పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ ఆలయ అధికారుల నిర్లక్ష్యం వాళ్ళ భక్తులు తగు నీటికి, స్నానాలకు ఇబ్బందులు పడాల్సినా పరిస్థితి ఏర్పడింది.

### నేతన్నలు, రైతన్నల

# సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

**మొదటి పేజీ తరువాయి...**సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు.మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గద్ద మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు.ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు



చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ మందు వరుసలో ఉంటుందని అన్నారు.పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.బీసి సంక్షేమం , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని, మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని,ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గ పోరాట వీరుడు జ్యోతిరావు పూలే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 11 :** బడుగు బలహీన వర్గాల పోరాట వీరుడు జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని మెట్ పల్లి ముదిరాజ్ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బస్టాండ్ సమీప హైవేపై ఉన్న బడుగు బలహీన వర్గ పోరాట వీరుడు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు జరిపారు.జయంతి వేడుకల్లో భాగంగా ముదిరాజ్ కాన్సిడెంట్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ ఆయన కుల రహిత కోసం బడుగు బలహీన వర్గాల వారికి విద్య కోసం పీడిత ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి చైతన్యం తెచ్చిన నాయకులు ముదిరాజ్ ముద్దుబిడ్డ జ్యోతిరాజ్‌పూలేని అన్నారు. రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సెక్రెటరీ తోకల రాజేశ్వరి మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు ఫలాలు అందాయని ఆయన చైతన్యమే పేద వారికి ఈరోజు విద్యావకాశాలు వచ్చాయని అన్నారు.ముదిరాజ్ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూల మాలయేసి జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ క్యాన్సన్స్ అడ్వైజర్ డాక్టర్ ఆనంద్ బాబు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర సెక్రెటరీ తోకల రాజేశ్వర్, ఉమ్మడి జిల్లా న్యాయ విభాగ అధ్యక్షులు వెలుగుల రాంబాబు ,మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య,జక్కంబాబు,తోకల సత్యనారాయణ,మారంపల్లి శ్రీనివాస్ ,పెద్దగుండ పోచయ్య,మారంపల్లి సాయన్న చేగొండశ్రీనివాస్, జయరాజు, కృష్ణంరాజు ముదిరాజ్ పట్టణ కుల సంఘ సభ్యులు నాయకులు పాల్గొన్నారు

# వరంగల్ సభకు భారీగా తరలి రావాలి

**-పాతికేళ్ల పార్టీ సభ జయప్రదం చేయాలి**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**రామ కిష్టయ్య సంగన భట్ల**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ధర్మపురి నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా భారీ సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ధర్మపురి నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీగా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని, ప్రస్తుతం 25 సంవత్సరం లో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఏప్రిల్ 27 న నిర్వహించ బోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు.రాబోయే అన్ని ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోందనీ, హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసు పాలవుతోందని విమర్శించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు వరం...రాజీవ్ యువ వికాసం పథకం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 11 :** భవిష్యత్తును మలిచే గొప్ప పథకం రాజీవ్ యువ వికాసం, ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ పథకం రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్ లో రూపుదిద్దుకుంది అని అన్నారు.మార్చి 15 నుంచి ఏప్రిల్14వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన, లబ్దిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో లబ్దిదారుడికి అత్యధికంగా రూ.4 లక్షల ఆర్థిక సాయం అందుతుందని, 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు. సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని కలలు కనేవారికి ఇది భరోసా కల్పించే అవకాశం అని అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారు కొత్తగా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారని, 2016 తర్వాత పొందిన ధృవీకరణ పత్రాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని వారు తెలిపారు. రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ వీటిలో ఏ ఒక్కటి వున్నా సరిపోతుందని అన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో హెల్ప్ లైన్ సెంటర్లను సంప్రదించ వచ్చుని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఇంతటి చక్కని పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హైమస్ లైట్ల ప్రారంభం



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 :** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపి నిధుల నుండి మంజూరైనా 1,50,000 నిధులతో ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామంలో ఏర్పాటు చేసిన హైమస్ లైట్‌ను శుక్రవారం బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా.రాచకొండ యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి వివిధ గ్రామలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్ అన్ని స్థానలను బీజేపీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయన్నారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదశివ్, బీజేపీ జిల్లా నాయకులు డా. వెంకట్ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, రణధీర్, వెంకటేష్, చారి, సంజీవ్, నరేష్, మల్లేష్, మహేష్, ప్రవీణ్, వంశీ, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం జగిత్యాల పట్టణంలోని అన్ని మస్జీదుల వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత చేతికి నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మైతాపూర్‌లో పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన



**చురకలు విలేఖరి, జగిత్యాల ఏప్రిల్ 11 :** రాయికల్ మండలంలో మైతపూర్ గ్రామంలో మైతాపూర్ 2 సెంటర్ శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం ఆహార పదార్థాలు, చిరుధాన్యాలు ఉపయోగించి ఆహార వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లందుల శ్రీనివాస్, ఏఎన్ఎం హేమలత,గ్రామ కార్యదర్శి తొగిటి వేణు,గర్భిణీ బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్ మమత,శాంత,స్రవంతి,ఆశ వర్కర్లు గంగనర్సు,మమత, తులసి,శంకరమ్మ, పాల్గొన్నారు.

## భక్తులకు పండ్లు, మజ్జిగ పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో చిన్న జయంతి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 3 రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, చతిస్గఢ్ రాష్ట్రాల నుండి దాదాపు 3 లక్షలకు పైగా దీక్షాపరులు మరియు సాధారణ భక్తులు అంజన్న దర్శనానికి వస్తున్నారు. కాలినడకన వచ్చే భక్తులకు జగిత్యాల పట్టణానికి చెందిన మూసిపట్ల వెంకట రమణయ్య, వెంకట లక్ష్మీ జ్ఞాపకార్థం వారి కుమారుడు, జయశ్రీ ప్రింటర్స్ అధినేత మూసిపట్ల దేవేందర్, వారి సతీమణి భాగ్యలక్ష్మి, కూతురు కౌముది లు త్రాగునీరు, అరటిపండ్లు, మజ్జిగ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం చిన్న జయంతి మరియు పెద్ద జయంతి సందర్భంగా సేవ చేస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా త్రాగునీరు, అరటిపండ్లు, మజ్జిగ ను అందిస్తుండటం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చైత్ర పౌర్ణమి హనుమాన్ జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

ధర్మపురి క్షేత్రంలో హన్మాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. చైత్ర పౌర్ణమి హన్మాన్ జయంతిగా భావించ బడుతున్న ఆ సందర్భాన్ని పుర స్కరించుకుని ఏటా ధర్మపురి క్షేత్రస్థ దేవస్థానంలో సాంప్రదాయ రీతిలో స్వామి జయంతి వేడుకలను వైభ వంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఏప్రిల్ 12వ తేదీన శని వారం దేవస్థానం లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో, అలాగే గోదావరీ తీరస్థ గడ్డ హన్మాండ్ల ఆలయంలో జన్మదిన కార్యక్రమాలను నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు.

**జయంతికి ఏర్పాట్లు ముమ్మరం**

ఏప్రిల్ 12న ఆంజనేయ జయంతిని పురస్కరించుకుని, 12,13,తేదీలలో ఆంజనేయ ఆలయంలో నిర్వహించ నున్న ప్రత్యేక కార్యక్రమాలలో భాగస్వాము లయ్యేందుకు సుదూర ప్రాంత హన్మాన్ దీక్షాపరులు సాంప్రదాయా చరణలో భాగంగా విచ్చేయ నున్నారు. దేవస్థానం ఏసీ ఈఓ శ్రీనివాస్, మార్గ దర్శకత్వంలో, దేవస్థాన చైర్మన్ జక్కు రవీందర్ ధర్మ కర్తలు, సిబ్బంది పర్యవేక్షణలో, ఆలయ అర్చకులు వొద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలలో భాగంగా మూడు రోజుల పాటు పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పూజలు, నీరాజన, మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వేలాది మంది హన్మాన్ భక్తులు 12,13 తేదీలలో హన్మాన్ దీక్షా విరమణలు చేయను నందున భక్తుల సౌకర్యార్థం త్రాగు నీటి ఏర్పాట్లు, దేవస్థానం లోనా, బయటా చలువ పందిళ్ళు, విద్యుత్ దీపాలంకరణలు, తాత్కాలిక టెంట్లు, ప్రత్యేక క్యూలైన్ల లాంటి వసతుల మెరుగుదల చర్యలు గైకొంటున్నారు. అసంఖ్యాకులైన దీక్షా. పరులు గత వారం రోజులుగా ఉదయం నుండే సుదూర ప్రాంతాల నుండి క్షేత్రానికి ఏతెంచి, పవిత్ర నదీ స్నానాలు ఆచరించి, దైవదర్శనార్థం బారులుతీరి ప్రధానాలయం ముందు వేచి ఉంటున్నారు. అలాగే క్షేత్రంలోని గోదావరీ తీరస్థ, భద్రా మరియు గోదావరీ నదుల సంగమ స్థానమైన ప్రదేశంలో, గోదావరి తీరాన్ని ఆనుకుని వెలసిన, హన్మాన్ గడ్డ పేరుతో సుపరిచిత మైన భక్తాంజనేయ దేవాలయంలో వంశపారంపర్య అర్చకులు మధ్వాచారి రాంకీషన్, పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆంజనేయ జయంతి వేడుకలను ఏటా ఘనంగా నిర్వహించే క్రమంలో విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు.

## అంగన్వాడీలో పోషణ పక్వాడ



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 11 :** మల్యాల మండలంలోని కొండగట్టులో అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను వివరించారు. ప్రతి ఒక్క మహిళ రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పవిత్ర, అంగన్వాడి మమత, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్,రాయికల్ మండలంలో మైతపూర్ లోని 2 కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం సీమాంతాలు నిర్వహించారు. అనంతరం ఐసీడిఎస్ సూపర్ వైజర్లు కవితా రాణి, పద్మావతి లు మాట్లాడుతూ తినే ఆహార పదార్థాలలోరోజుకు ఒక పూట చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లలు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహనా కల్పించారు. పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని, పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ గురించి తల్లులకు కవిత రాణి, పద్మావతి లు అవగాహనా కల్పించారు.ఆహార పదార్థలు, చిరు దాన్యాలు ఉపయోగించి వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లందుల శ్రీనివాస్, ఏఎన్ఎం మాదేశి శిరీష, హేమలత,గ్రామ కార్యదర్శి తొగిటి వేణు,గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్ అరుణ, జయమాల, మమత,శాంత,స్రవంతి,ఆశ వర్కర్లు మంజుల, గంగనర్సు,మమత, తులసి,శంకరమ్మలు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి



**-పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** మన సమాజానికి పునాదిరాయిగా నిలిచిన అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహాత్మా జ్యోతిభాపూలే కు భారత రత్న ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ దావావసంతలు కేంద్రప్రభు త్వాన్ని కోరారు.శుక్రవారం జిల్లా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే పార్కు లో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ. కార్యక్రమంలో జ్యోతీభాపూలే,సావిత్రీ భాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎల్.రమణ, టి.జీవన్ రెడ్డి,దావా వసంత లు మాట్లాడుతూ పూలే మరణించి 130 ఏళ్ళు దాటినా ఆయన ఆలోచనలకు అనుగుణంగా అన్ని వర్గాల వారిలో సమానత్వం అనేది ఒక కుటుంబ విలువగా మార్చేందుకు బీసీ సంఘాలు కృషి చేయాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చారన్నారు. మహిళా సాధికారత కు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందని ఆరు గ్యారెంటీ ల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పాటు రూ.500 గ్యాస్ సిలెండర్ పథకాలు అమలు చేయడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో వెనుకబడిన కులాలకి 42 శాతం రిజర్వేషన్లు ఆమోదించిన విధంగా అమల్లోకి తీసుకు రావాల న్నారు.పూలే జయంతి రోజున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని,కేంద్ర స్థాయిలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు.పూలే దంపతుల విగ్రహాలను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ స్పందన,టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ,రాష్ట్ర నేత మానాల కిషన్, బీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండ బేరి నరేష్,బీసీ సంఘాల మహిళా జిల్లా అధ్యక్షురాళ్లు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,బైరి రాధ,ములస్తం శివ ప్రసాద్,జాజాలరమేష్, పి.హన్మంత్ రెడ్డి,కొక్కు గంగాధర్, ముఖేష్ ఖన్నా, చింతల గంగాధర్,తిరుపురం రాం చందర్, పెండెం చిన్న గంగాధర్, సంజయ్ సామ్రాట్,రాపర్తి రవి,పూసాల ఆశోక్ రావు,వెల్ముల ప్రకాష్ రావు, పుప్పాల నర్సింగ రావు, దుమాల రాజ్ కుమార్,జిల్లా,డివిజన్,వివిధ మండలాల బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొల్లెల కాపరుల సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

**-జిల్లా అధ్యక్షులు ఎలుక రాజుయాదవ్ పిలుపు**



**చురకలు విలేకరి ఎండపల్లి11(ఏప్రిల్)** : ఏప్రిల్ 13న బీపీ మండల్ యాదవ్ గారి వర్ధంతి మరియు గొల్లెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవాన్ని యాదగిరి గుట్ట( యాదాద్రి) లోని లక్కీ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుతుందని దీనికి జగిత్యాల జిల్లాలో ఉన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ప్రజాప్రతినిధులు, హాజరై గొల్ల, కురుమల, గొల్లెల కాపరుల ప్రస్తుత స్థితిగతులు సహకార సంఘాల నిర్వహణ సంక్షేమం పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతెన్నులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. 13న ఉదయం 10గంటలకు జండా విష్కరణ, వక్తల, అతిధుల సందేశాలు అనంతరం జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలతో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల మరియు మేకల పెంపకం పై అవగాహన కార్యక్రమం వుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ జగిత్యాల జిల్లా అధ్యకులు పలుమారు మల్లేష్. యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలుక భగవాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు అల్పాహారం వితరణ



**చురకలు విలేకరి. బీర్ పూర్ ఏప్రిల్ 11 :** హనుమాన్ జయంత్ సందర్భంగా కొండగట్టు పాదయాత్ర ద్వారా వెళుతున్న స్వాములకు హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు పూదూరి శోభన్ ఆధ్వర్యంలో శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద అల్పార వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ కానిస్టేబుల్ గొల్ల రవి నరేష్ శరణ్య మరియు సేవా సమితి నాయకులు రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు ఉరుముల శరత్‌రెడ్డి ఉరుమళ్ళ రాజేందర్ రెడ్డి మారం రవి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 11 :** సీనియర్ జర్నలిస్టు చిలుముల రాజేందర్ తల్లి లక్ష్మీ గత శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వగ్రామమైన రామడుగు మండలం రుద్రారం గ్రామంలో కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ లు పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు,పెగడపల్లి సింగిల్ విండో చైర్మన్ ఓరుగంటి రమణారావు, రామడుగు మండలఅధ్యక్షులు జితేందర్‌రెడ్డి, నాయకులు గుర్రం రాజశేఖర్,తన్నీరు బాబు,ఏదుల్ల పరమేష్ ,నర్సయ్య,నరేష్ ఉన్నారు.

## నేడు పొలాసలో లక్ష్మీ సరస్వతి హోవనం

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** జగిత్యాల రూరల్ మండలం పొలాస 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత దేవాలయంలో శనివారం యజ్ఞం నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండర్, చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. ప్రతి పౌర్ణమి నాడు హెూమ యజ్ఞం కార్యక్రమాలు నిర్వహిస్తానున్నామని స్వరూప అన్నారు.శ్రీమాన్ నంబీ వేణుగోపాలచార్య కౌశిక మంగళసాషణములచే బ్రహ్మర్శి తీగుళ్ల విషు శర్మ పర్యవేక్షణలో శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతి హోవనం పౌర్ణమి సందర్భంగా నేడు ఉదయం 9గంటల నుండి 12 వరకు కార్యక్రమం ఉంటుందని స్వరూప వివరించారు. భగవత్ బంధువులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రలు కాగలరని స్వరూప కోరారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోను

**-పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి హుజురాబాద్ ఏప్రిల్ 11 :** రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోను. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండలం గూడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఎన్నికల మేనిఫెస్టోలో అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పుడు కొన్ని సన్నం వడ్లకే ఇవ్వడం సరికాదన్నారు. అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాతావరణ పరిస్థితులు అనిశ్చితంగా ఉన్నందున, రైతుల పంటను వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సాగునీరు విడుదల కోసం అధికారులతో – స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ కే పాటిల్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ అనిల్ కుమార్‌తో మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీరవీందర్ , పిఎ సి ఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నవీన్,లక్ష్మణరావు,డైరెక్టర్‌లు, అధికారులు మాజీ జడ్పీటీసీ లు మాజీ సర్పంచ్ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# పోతన కాలనీలో ఎలక్ట్రీషన్ లేక ప్రజలు ఇక్కట్లు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 11 :** సింగరేణి సంస్థ ఆర్జి 2 పరిధిలోని పోతన కాలనీ ఎలక్ట్రిషన్ లేకపోవడంతో ప్రజలు కార్మిక కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కార్మిక కుటుంబాల కోసం సింగరేణి యాజమాన్యం 1180 నివాస గృహాలు (క్వాటర్లు) ఏర్పాటు చేసినారు ఇక్కడ నివాసం ఉంటున్న కార్మికుల కుటుంబాల కోసం సింగరేణి యాజమాన్యం సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసింది కానీ అక్కడ ఎలక్ట్రిషన్ లేకపోవడంతో ఉదయం పూట కరెంటు పోతే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది ఏ సమయంలో పడితే ఆ సమయంలో కరెంటు పోవడంతో కార్మికులు కార్మిక కుటుంబాల పిల్లలు చాలా ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు అసలే ఎండాకాలం దాంతో కరెంటు నిత్యం పోవడంతో చిన్నపిల్లలు ఉన్నవారు రాత్రి డ్యూటీ కి వెళ్లి వచ్చిన కార్మికుడు కరెంటు లేక వేడికి నిద్ర పోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు గతంలో పోతన కాలనీ సబ్ స్టేషన్కు ఎలక్ట్రిషన్ ఉండేవాడు కానీ అతని పదవి విరమణ అనంతరం పోతన కాలనీలో ఎలక్ట్రిషన్ నియకపించకపోవడం వల్ల కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కరెంటు పోయిందని సబ్ స్టేషన్కు వెళ్లి చెబుదామని పోయేసరికి ఎప్పుడూ తాళం వేసి ఉన్న దర్శనమే కనిపిస్తుంది. ఎయిట్ ఇంక్లైన్ లో ఉండే ఎలక్ట్రిషన్ అక్కడ విధులు చూసుకొని ఎప్పుడో ఆయనకు నచ్చినప్పుడు పోతన కాలనీ సబ్ స్టేషన్ వచ్చేసరికి కరెంటు లేదని కార్మికులు తెలపడంతో ఎలక్ట్రిషన్ ఒక్కడినే ఉన్నాను ఎంత అని చేయాలి అని సమాధానం చెప్పడంతో కార్మిక కుటుంబాలు వారి బాధను అర్థం చేసుకొని వెనుతిరిగి వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది సింగరేణి యాజమాన్యం కార్మిక కుటుంబాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెబుతున్న అధికారులుకార్మికులసమస్యలుపట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకొని గతంలో మాదిరిగానే పోతన కాలనీ సబ్ స్టేషన్ కు ఒక ఎలక్ట్రిషన్ను నియమించాలని స్థానిక కార్మిక కుటుంబాలు కోరుతున్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి

**-రజతోత్సవ సభ సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల**

**-మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 11 :** బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.హుస్నాబాద్ బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యా యాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలం గాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిం దన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ఈ సభకు హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు హాజరై 27 నా జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 11 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు బీసీ సంఘాల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమర్ నగర్ చౌరస్తాలో జ్యోతి రావు పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.బీసీ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బుతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పు రాజు,గోపగాని సారయ్య గౌడ్,సయ్యద్ మస్రత్, భూషణవేణ సురేష్ గౌడ్, టి. సుభాష్ రావు, నెత్తట్ల కుమార్, కొమ్ము శ్రీనివాస్, ఎడవల్లి శంకర్, భీమోజు సురేందర్, మారుపాటి రవి,శ్రీనివాస్,నూగిళ్ళ వీరేశం, నక్క సంతోష్, ముక్కెర రాజేశం,ఈర్ల నరేష్,డివిఎస్ మూర్తి, తాళ్ల కళ్యాణ్, అట్ల సమ్మయ్య, రామగిరి రాజమౌళి, పడాల శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి పరామర్శ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 11 :** మాజీ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, బాబాయ్ నగరంలోని ఆమీర్ నగర్ నివాసంలో ఉంటే షేక్ అయ్యుబ్ బా జమాల్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయినరు. ఈ నేపథ్యంలో అయూబ్ కొడుకు అనస్ బజామ్మల్, అల్లుడు అబ్దుల్ రెహమాన్ ని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించినారు. అయినతో పాటు మైనార్టీ సెల్ డిస్టిక్ ప్రెసిడెంట్ మహమ్మద్ తాజుద్దీన్ ,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా డిస్టిక్ కోఆర్డినేటర్ ఆమేర్ పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలని ముస్లింల నిరసన




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జామా మసీదులో శుక్రవారం ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జహంగీర్ మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.వాక్ఫ్‌కు సంబంధించిన భూములు ముస్లిం పెద్దలు కోటీశ్వరులు దానాలుగా ఇచ్చిన భూములు అని అన్నారు. ఇట్టి భూములు దాన ధర్మాలుగా వచ్చిన భూములని, ట్రస్టుల ద్వారా, సొంతంగా కొనుగోలు చేసిన భూములని అన్నారు. వాక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్ , కోశాధికారి లారీ అహ్మద్, ఉపాధ్యక్షులు డీలర్ బాబా, సలహాదారులు డాక్టర్ అహ్మద్, జాఫర్ షరీఫ్, ఖాదర్, చాంద్ పాషా, ముజఫర్, మాజిద్, రఫీక్, ఇర్ఫాన్, రిజ్వాన్, ఆసిఫ్,అంజద్, తాజ్, ఇమామ్, తబ్రేజ్, జీశాన్, సోహేల్, జహంగీర్ తో పాటు 200మంది పాల్గొన్నారు.

# తులం బంగారానికి మోక్షం ఎప్పుడో.. చెప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

**-607 లబ్ధిదారులకు రూ.6.07 కోట్ల చెక్కుల పంపిణీ**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి హుజురాబాద్ ఏప్రిల్ 11 :** హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు రూ. 6,07,70,412 విలువగల కల్యాణలక్ష్మి %ఢ% షాదీ ముబారక్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.."ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పటికీ ఒక్క గ్రామానికైనా ఇచ్చిందా?" అని సూటిగా ప్రశ్నించారు. ప్రజలను మోసం చేస్తూ, అమలు చేయని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, "తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ఈరోజు ప్రజలకు ఊరట ఇస్తున్నాయి. కానీ వాటినే నిలిపివేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై విరోధాన్ని చూపుతోంది. కేసీఆర్ మీద కోపం ఉంటే పథకాల పేర్లు మార్చండి కానీ ప్రజలకు మేలు చేసే పథకాల్ని మాత్రం కొనసాగించండి" అని హితవు పలికారు. "ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్ వంటి జనహిత పథకాలు కూడా నిలిపివేయడం దారుణం" అని ఎద్దేవా చేశారు. ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కమిషన్లకు కేంద్రంగా రాష్ట్ర పరిపాలన నడుస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట, వీణవంక పీఎసిఎస్ చైర్మన్లు పోనగంటి సంపత్, విజయ్ భాస్కర్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ స్వప్న, వైస్ చైర్మన్ డైరెక్టర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్గునూర్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ ఏప్రిల్ 11 :** అల్గునూర్ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో రూ. 105 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు ఆయన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ఇప్పటికే అల్గునూరు గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా గ్రామ అవసరాలు తీర్చి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానన్నారు. నియోజకవర్గ నిధులతోనే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఇక్కడ చేపట్టే పనులతో అల్గునూరు శకవేగంగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోగల ఈ గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా వివిధ పనుల నిమిత్తం ఇప్పటికే కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మినారాయణరెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్. కంది అశోక్ రెడ్డి, ఎల్లారెడ్డి, కొమ్ము శ్రీనివాస్, సింగం శ్రీనివాస్, అనోహర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 11 :** అంటరానితనంకు వ్యతిరేకంగా కుల వివక్ష నిర్మూలన రూపు మాపుటకు విశేష కృషి సల్పిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ముందుకు సాగుదామన్నారు. సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 19 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వారి సేవలను కొనియాడారు. పుణే నగరంలో 11ఏప్రిల్ 1827 లో జన్మించాడని 1873లో సత్య శోధక్ సమాజ్ ను స్థాపించి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని చదువు లేని రోజులలో అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యనందించాడని వివరించారు. మహాత్మ పూలే ఆశయసాధనకు కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నేతలు రుద్ర శ్రీనివాస్, గడ్డం మధు జిల్లా ధనుంజయ్, గ్రంథాలయ కమిటీ నాయకులు చెన్న విశ్వనాథం రాస భూమయ్య ఎండి మౌలానా రాచకొండ పెద్ద దేవయ్య సుతారి రాములు భూపెల్లి నగేష్ అందే వంశీకృష్ణ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగికి సన్మానం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 11 :** గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు లోని పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్‌లో గత 7 సంవత్సరాలుగా వెటరినరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఉప్పరి మధుమోహనరావు తన ఉద్యోగ పదవి విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు. ము సందర్భంగా ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.బోనగిరి నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ కందుకూరి రవీందర్ హాజరై మధుమోహన్ గారి సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. తెలంగాణ వెటర్నరి అసిస్టెంట్ సర్జన్స్ స్టేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డా.బద్దం రాజేందర్ రెడ్డి, జిల్లా వెటర్నరిఅసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. మనీషా, టిఎన్జీవిఏ ప్రెసిడెంట్ పూర్ణ చందర్, జగిత్యాల టిఎన్జీఓ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డి, వెటర్నరి డాక్టర్స్ రామకృష్ణ, తిరుపతి గౌడ్, శ్రీప్రియ, రవీందర్, జిల్లాలోని వివిధ మండలాల నుండి పారా వెటర్నరి స్టాఫ్, గొల్లపల్లి మండల స్టాఫ్ ఇక్బాల్, సంధ్య, రవీందర్, నరహరి, నర్సయ్య, నిశాంత్, శంకరమ్మ, శ్రీనివాస్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడాలపల్లి గ్రామ వాసికి డాక్టరేట్




**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 11 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మామిడాలపల్లికి చెందిన గుడిపాటి వెంకట్ రెడ్డి – అరుణ దపంతుల కుమారుడు గుడిపాటి నవీన్ రెడ్డి , అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీలో డాక్టర్ అంజుమోని దేవి ఆధ్వర్యంలో పీహెచ్ డీ పూర్తి చేసి అధికారికంగా అస్సాం రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఫోన్ మాట్లాడి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్షం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 11 :** గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ బాలింతలకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఆరు నెలల లోపు చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆకుకూరలు కూరగాయలు ఆరోగ్య పరిశుభ్రత యోగక్షేమాల గురించి ఆరోగ్యాల విషయాలపై రక్తహీనత వీటిపై తల్లులకు కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తూ అంగన్వాడీ టీచర్లు రజిత గ్రామస్తులు అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల టీచర్, స్వప్న , పిల్లలు తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి అభినందనలు



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 11 :** ఎండపల్లి గ్రామానికి చెందిన బైకని శరణ్య జాతీయస్థాయి అండర్ 19 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు అభినందించి ప్రయాణ ఖర్చులకోసం రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎండపల్లి గ్రామం నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా గొప్ప విషయమన్నారు. జాతీయస్థాయిలో కూడా మంచిగా రానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి, గెల్లు శేఖర్, నూనె శ్రీనివాస్, మారపల్లి రవీందర్ రెడ్డి, మారేపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎండపల్లి మాజీ సర్పంచ్ అందుర్తి గంగాధర్, బూరగడ్డల శ్రీనివాస్, ఇబ్రహీం, సబ్బ సంతోష్, బైకని శంకరయ్య పాల్గొన్నారు.

## పాత్రికేయునికి మాజీ మంత్రి పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, సిటీకేబుల్ అధినేత టివి. సూర్యం ఇటీవలే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి పడి గాయపడగా, శుక్రవారం ఆయనను మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ చైర్మన్ గిరినాగభూషణం తదితరులున్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు కుంభమేళలా తరలిరండి

**-మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 11 :** కరీంనగర్ నగరంలోని ఒక ప్రైవేటు హెూటల్లో శుక్రవారం రోజున స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్, మరియు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌లు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిద్ధమయ్యన్నారు. కరీంనగర్ అంటేనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇష్టమైన జిల్లా అని ఎన్నో సందర్భాల్లో చెప్పడం జరిగిందని,కరీంనగర్‌లో ప్రారంభించిన ఏ కార్యక్రమమైన విజయవంతమవుతుందని వారు భావిస్తారని, 2001లో పార్టీని కరీంనగర్‌లోనే ప్రారంభించారని, తదనంతరం రైతుబంధు, దళిత బంధులాంటి గొప్ప కార్యక్రమాలు ఇక్కడే వారు ప్రారంభించారని, ప్రజల సంక్షేమం కోసం వారు చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం విజయవంతమైందన్నారు.అదేవిధంగా సిల్వర్ జూబ్లీ వేడుకలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిఒక్క బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు తరలివెళ్లేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,50,000 మందికి తగ్గకుండా సభకు వెళ్లేందుకు అన్ని చర్యలను తీసుకున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలను సభకు తరలించడానికి రవాణాకు సంబంధించి ఆర్టీసీ నుండి 400బస్సులను ఏర్పాటు చేశామన్నారు. వాటికి డబ్బులను కూడా చెల్లించడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహించామని, సభకు తరలివచ్చేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇటు ప్రజల్లో కూడా చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇంకా 200 బస్సులు కావాలని ఆర్టీసీని అడగనున్నట్టు వారి తెలిపారు. ఆర్టీసి రవాణా తోపాటు, పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులతో పాటు, మహారాష్ట్ర నుండి కూడా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలంటే ప్రజల పండుగని... తెలంగాణ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని ఇది పార్టీ పండుగ కాదు ప్రజల పండుగని వారన్నారు. కెసిఆర్ పుట్టి ఉండకపోయుంటే టిఆర్ఎస్ పార్టీ స్థాపించేవారు కాదని, టిఆర్ఎస్ పార్టీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, తెలంగాణ రాష్ట్రం రాకపోయి ఉంటే, ఉమ్మడి పాలనలో.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు దరిద్రం అనుభవించే వారిని ఆవేదన వ్యక్తం చేశారు. సిల్వర్ జూబ్లీ వేడుకలకు సన్నద్ధం కావడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదివరకే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారని, రేపు మరొకసారి వారు కరీంనగర్ కు రానున్నారని,పార్టీ ముఖ్య నాయకులతో, చింతకుంట లోగల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఏర్పాట్లు చేసుకున్నామో, ఏవిధంగా కార్యచరణ రూపొందించుకున్నామో ఆ నివేదికను సమావేశంలో వారికి అందజేయనున్నట్టు ఎమ్మెల్యే గంగుల తెలిపారు.తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం పై మండిపడ్డారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో10 ఏళ్ళు తెలంగాణ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెందిందని, అందులో కరీంనగర్ ది ప్రత్యేక స్థానం అన్నారు. అప్పటి ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్యేగా నేను అప్పటి మంత్రి ఈటల రాజేందర్ లో కలిసి, సబర్మతి రివర్ ఫ్రంట్ ను అధ్యయనం చేసి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి సుమారు 750 కోట్ల రూపాయలతో,కరీంనగర్లో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రారంభించి పనులను చేపట్టామని, అయితే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో స్విచ్ ఆఫ్ చేసినట్టే పనులను ఆపేసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ మూసీ నదిని సబర్మతి రివర్ ఫ్రంట్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని వారు చెప్పడం శోచనీయమన్నారు.ఎలాంటి ప్రారంభోత్సవం చేయకుండా, స్థలసేకరణ చేయకుండా, ఎలాంటి పర్యావరణ అనుమతులను తీసుకోకుండా, మూసినదిని అభివృద్ధి చేస్తాననడం వారికే చెందిందన్నారు. కరీంనగర్ లో అన్ని అనుమతులు ఉండి, టూరిజం శాఖ ద్వారా 100 కోట్ల రూపాయల నిధులు మంజూరై, అదేవిధంగా 542 కోట్ల రూపాయలతో జీవో కూడా మంజూరై ఉన్న ప్రాజెక్టును మొదటగా పూర్తిచేయండని వారికి హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపివేసినట్టు, అదేవిధంగా కరీంనగర్ బ్రహ్మోత్సవాల వేడుకలను చేయకుండా అడ్డుకున్నట్టు, మానేరు రివర్ ఫ్రంట్ ను కూడా ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ కే తలమానికమైన కేబుల్ బ్రిడ్జి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కనీసం బ్రిడ్జి పైన తారు వేయకుండా గుంతలుగా ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. డైనమిక్ లైట్స్ వెలగకుండా పోయాయని, వాటిని పట్టించుకున్న నాథుడే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సరనరం కాలం పూర్తయిందని, కానీ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ పాలన కుంటుపడిందని వారు విమర్శించారు. ఇప్పటికైన ఎవరో ఒక మంత్రి జిల్లాకు ఇన్చార్జిగా ఉండి , మా ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు, తుల ఉమ, కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అక్బర్,బి ఆర్ ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం



**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ఎండపల్లి, ఏప్రిల్ 11 :** అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎండపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 24 లక్షల రూపాయల విలువ గల 24 కళ్యాణ లక్ష్మీ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకు ముందు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకున్న ప్రతి లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, కళ్యాణ లక్ష్మి దరఖాస్తు పైన సంతకం కొరకు ఎవ్వరు వచ్చిన ఎప్పుడూ వచ్చిన వారికి ఇబ్బంది కలగకుండా అక్కడిక్కడే సంతకం పెట్టి పంపించడం జరిగిందనీ,గత పాలకుల లాగ మేము లబ్ధిదారులను ఇబ్బంది పెట్టడం లేదని,గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం మాట పక్కకు పెట్టీ కనీసం రేషన్ కార్డులను అయిన జారీ చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎక్కడ లేని విధంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కె. రవికాంత్,డిప్యూటి ఎమ్మార్వో అనిల్ కుమార్,అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలంధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి గోపిక,తిరుపతి,మద్దుల గోపాల్ రెడ్డి,గూడ రాంరెడ్డి,శ్రీనివాస్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,సోమిషెట్టి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 11 :** వక్ఫ్ భూముల కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం కోరుట్ల పట్టణ ముస్లింలు శాంతి యుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు యువత చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో నిరసన తెలిపారు. వక్ఫ్ భూములపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కొత్త చట్టం ముస్లింల షరియత్ నిబంధనలకు విరుద్ధంగా ఉందని, వక్ఫ్ భూముల పరిరక్షణకు బదులు, వాటిని ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావడం ద్వారా ముస్లిం సమాజ హక్కులకు తీవ్ర భంగం కలిగే అవకాశం ఉంది అని వారు తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు మైనారిటీల హక్కులను గౌరవిస్తూ, ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లును వెనక్కి తీసుకునే వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభను విజయవంతం చేయాలి



**-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న వరంగల్ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్‌లతో కలసి జగిత్యాల నియోజకవర్గ ముఖ్య బిఆర్ఎస్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు జగిత్యాల నియోజవర్గానికి చెందిన జగిత్యాల పట్టణ, జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల, సారంగపూర్, బీర్పూర్, రాయికల్ మండలాల నుండి 5వేల మందిని తరలించాలని దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27న ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి, రజతోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త

# మహాత్మ జ్యోతిరావు పూలే



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 11 :** స్వాతంత్ర్యం రాకముందే సామాజిక సమస్యలపై తిరుగుబాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని తహసిల్దార్ ఖయ్యూం అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలేను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకు వారి అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం 1952లో వచ్చిందని, అంతకుముందే నాగరికత లేని రోజుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితమంతా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అంకితం చేశారన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్య నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు ఆనాడు స్త్రీలకు స్వేచ్ఛ ఉండేది కాదని, తరతరాలుగా అణచివేతకు గురయ్యారన్నారు. చదువు ద్వారానే అభివృద్ధి చెందాలనే మహెూన్నత ఆశయంతో స్త్రీలు కూడా చదువుకుంటేనే పురుషులతో సమానంగా ఎదగగలరని తన సతీమణి సావిత్రిబాయి ద్వారా బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటుచేసిన ఘనత పూలేదన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహ సిల్దార్ గణేష్,ఆర్ ఐ లు దేవదాస్,పద్మయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్, కొమ్ముల ఆదిరెడ్డి, వాసం ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.